క్లుప్తంగా

మాజీ మంత్రి ఆర్డీఆర్‌ను కలిసిన మంత్రులు


తుంగతుర్తిలో దామోదర్ రెడ్డితో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్

తుంగతుర్తి : రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం తుంగతుర్తిలోని మాజీ మంత్రి దామోదర్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్డీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సంకేపల్లి సుధీర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, గుడిపాటి నర్సయ్య, తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు ఉన్నారు.

నేడు, రేపు పీడీఎస్‌యూ శిక్షణ తరగతులు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేట : కరీంనగర్ జిల్లా కేంద్రంలో శని, ఆదివారాల్లో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్‌కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. శిక్షణ తరగతుల్లో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రారంభ ఉపన్యాసం చేస్తారని తెలిపారు. అలాగే ప్రొఫెసర్లు, మేధావులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, అన్వేష్, రాము, బాబు, కర్ణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు సరిగా భోజనం అందించని వార్డెన్ రవికుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి అన్నారు. శుక్రవారం ఆయన హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. వార్డెన్ హాస్టల్‌లో అందుబాటులో ఉండకపోవడంతోపాటు వర్కర్లతో పని చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని తెలిపారు. దీంతో విద్యార్థులు ఉపవాసం ఉండాల్సి వస్తుందని అన్నారు. ఈ హాస్టల్‌లో గతంలో కూడా ఇటువంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని, అయినా వార్డెన్‌పై చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హాస్టల్‌లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి వెంటనే వార్డెన్ రవికుమార్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, యశ్వంత్, ప్రవీణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా రమేష్‌యాదవ్

సూర్యాపేట : బీసీ రాజ్యాధికార సమితి జిల్లా సోష ల్ మీడియా ఇన్‌చార్జ్‌గా ఆరాల రమేష్ యాదవ్ నియమితులయ్యారు. శుక్రవారం సూర్యాపేటలోని బ్రాహ్మాండ్లపల్లి ఫంక్షన్ హాల్‌లో ఈ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేష్ నియామకపత్రం అందజేశారు. అనంతరం రమేష్ యాదవ్ మాట్లాడుతూ తనను సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

సభను జయప్రదం చేయాలి

నాగారం : తిరుమలగిరిలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పసుపులేటి వెంకట్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 14న సీఎం రేవంత్‌రెడ్డి తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభిస్తారని తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలి

నూతనకల్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా మండలానికి గురుకుల, మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు హామీ ఇవ్వాలని మండల కేంద్రంలో పలువురు పీడీఎస్‌యూ నాయకులు కోరారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు జస్వంత్, ప్రవీణ్, అప్సర్, బన్నీ, సందీప్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

కుటుంబ నియంత్రణ పాటించాలి


తుంగతుర్తి : వెంపటిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది


అర్వపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

తుంగతుర్తి : కుటుంబ నియంత్రణ పాటించాలని డాక్టర్ లింగమూర్తి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని వెంపటిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపల్లి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. జనాభా నియంత్రణ, కుటుంబ సంకల్పం, తల్లి- శిశువు ఆరోగ్య పరిరక్షణ వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్, మౌనిక, ఫౌజియ, ఆరోగ్య విస్తరణాధికారి తాడూరి వెంకన్న, రవి కుమార్, పీహెచ్ఎస్ టీకేఆర్ లక్ష్మి, ఫార్మసిస్ట్ శోభారాణి, ఎల్‌డీసీ శాంసన్, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, యాదగిరి, నరసింహచారి, నవీన్ కుమార్, ఏఎన్‌ఎంలు రజిత, నాగలక్ష్మి, నాగమణి, మణి, రూప, శైలజ, వెంకట్, ఆకారపు భాస్కర్, ఆశా కార్యకర్త పద్మ, తదితరులు పాల్గొన్నారు.

చిన్న కుటుంబం చింతలేని కుటుంబం

అర్వపల్లి : చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని మండల వైద్యాధికారి డాక్టర్ బి.నగేష్‌నాయక్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం అర్వపల్లిలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ అధికారులు కళమ్మ, సునీత, ఎంఎల్‌హెచ్‌పీలు గౌతమి, వశ్రిత, వాణి, హెల్త్ అసిస్టెంట్‌లు వీరయ్య, సైదమ్మ, సరస్వతి, దుర్గమ్మ, జ్యోతి, శకుంతల, ఊర్మిళ, గిరిజ, నాగరాణి, శ్వేత, విజయశాంతి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


నూతనకల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

జనాభా నియంత్రణకు కృషి చేయాలి

నూతనకల్ : ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటించి జనాభా నియంత్రణకు కృషి చేయాలని మండల వైద్యాధికారి సందీప్ అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నూతనకల్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ చరణ్, హెల్త్ సూపర్‌వైజర్ చిన్ని, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మౌనిక మాట్లాడారు. జనాభా నియంత్రణ, కుటుంబ సంక్షేమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్ కుమార్, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న తిరుమలగిరి

- సీఎం రాక నేపథ్యంలో పెండింగ్ పనులకు మోక్షం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు


తిరుమలగిరి క్రాస్ రోడ్డులో జరుగుతున్న పనులు


విద్యుత్ స్తంభాలకు వైరు గుంజుతున్న సిబ్బంది

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 14వ తేదీన తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంగా స్థానికంగా నెలకొన్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తోంది. ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో జిల్లా అధికారులు, స్థానిక నాయకులు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి, తిరుమలగిరి రూపురేఖలు మార్చేస్తున్నారు.

రోడ్డు పనులు వేగవంతం..

గత కొన్నేళ్లుగా వలిగొండ-తొర్రూరు డబుల్ రోడ్డు నిర్మాణం అస్తవ్యస్తంగా ఉండేది. పనులు ప్రారంభమైనా సైడ్ డ్రెయినేజీలు లేకపోవడంతో రోడ్ల పైనే మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లేది. అంతే కాకుండా, విద్యుత్ స్తంభాలు కూడా ప్రమాదకరంగా ఉండేవి. అయితే, సీఎం రాక నేపథ్యంలో గత వారం రోజులుగా రోడ్డు పనులు వేగవంతం కావడంతో పాటు, కొత్త విద్యుత్ లైన్లు వేస్తున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెత్తా చెదారం తొలగింపు..

మున్సిపాలిటీ పరిధిలోని రోడ్ల వెంబడి పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారాన్ని కూడా తొలగిస్తున్నారు. గతంలో సూర్యాపేట-జనగామ, మోత్కూరు-తొర్రూరు రోడ్లపై పిచ్చిమొక్కలు పెరిగిపోయి ఇబ్బందికరంగా ఉండేవి. వాటిని కూడా ఇప్పుడు తొలగిస్తూ పూర్తిగా శుభ్రం చేస్తున్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి రంగులు..

తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు కనీసం ఒక్కసారి కూడా రంగులు వేయలేదు. అయితే సీఎం పర్యటన సందర్భంగా ఈ కార్యాలయానికి కూడా కొత్తగా రంగులు వేస్తున్నారు. దీంతో తహసీల్దార్ కార్యాలయానికి కొత్త కళ వచ్చింది. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో తిరుమలగిరిలో అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో స్థానికుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన దొంతగాని నాగయ్య విద్యుదాఘాతంతో మృతి చెందడంతో శుక్రవారం ఆయన మృతదేహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా అన్నారం గ్రామానికి చెందిన దొంతగాని కృష్ణయ్య, దోసపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు దొంగరి ధనమ్మ, చెట్లముకుందాపురం గ్రామానికి చెందిన మామిడి శ్రీను ఇటీవల మృతి చెందగా మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెట్లముకుందాపురం గ్రామానికి చెందిన సింగం సైదులు అనారోగ్యంతో బాధపడుతుండగా అతడిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకి రాంరెడ్డి, పరెడ్డి సీతారాంరెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, కొండమీది గోవిందరావు, గండు శ్రీను, నెమ్మాది నగేష్ పాల్గొన్నారు.


నాగారంబంగ్లాలో సంజీవరెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

నాగారం : నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామానికి చెందిన రిటైర్డు హెడ్‌మాస్టర్ జినుగ సంజీవరెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, దోమల బాలమల్లు, కన్నెబోయిన మల్లేష్, కూరం వెంకన్న, చిప్పలపల్లి చిరంజీవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

అర్వపల్లి : మన ఇసుక మన వాహనం పథకం పటిష్టంగా అమలు చేయడానికై నిఘా కోసం జాజిరెడ్డిగూడెంలో బైపాస్‌రోడ్డు, రీచ్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో కొన్ని పనిచేయడంలేదని, వాటిని వెంటనే మరమ్మతు చేయించాలని కోరుతూ కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేసినట్లు వినియోగదారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చొల్లేటి రమణ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గత రెండు నెలలుగా ఈ సీసీ కెమెరాలు కొన్ని పనిచేయడంలేదని చెప్పారు. కెమెరాలను మరమ్మతు చేయించి నిఘా పటిష్టంగా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

రేషన్ నిధులు కేంద్రానివే..

తిరుమలగిరి: రేషన్ కార్డులపై ప్రధాని మోదీ బొమ్మ లేకపోవడం సముచితం కాదని, కేంద్రం ఇచ్చిన నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం ఆయన తిరుమలగిరిలో విలేకరులతో మాట్లాడారు. 14న తిరుమలగిరిలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను బీజేపీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని అన్నారు. సొమ్ము కేంద్రానిది అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు వై.దీన్‌దయాళ్, ఎం.యాదగిరి, వెంకటేశ్వర్లు, సోమయ్య, వెంకట్‌రెడ్డి, సంతోష్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి


బాలెంల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థితో చదివిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్


బాలెంలలోని పల్లె దవాఖానాలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట : సీజనల్ వ్యాధుల పట్ల వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం బాలెంల పల్లె దవాఖానాను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. వైద్యసిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలను సందర్శించి సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో ఇంగ్లిష్, తెలుగు పాఠాలు చదివించి అభినందించారు. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి తెలుగు, ఇంగ్లిష్ భాషలలో పట్టు సాధించాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మెడికల్ అధికారి మణిరత్నం, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నీరజలత, ఉపాధ్యాయులు రేణుక, ఎల్లమ్మ అంగన్‌వాడీ టీచర్ నాగమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరాజు ఉన్నారు.

అర్హులకు రేషన్‌కార్డులు ఇవ్వాలి..

అర్వపల్లి : అర్హులందరికీ రేషన్ కార్డులివ్వాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శుక్రవారం ఆయన అర్వపల్లిలోని తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి సందర్శించారు. భూభారతి, కొత్తరేషన్ కార్డుల జారీ, మన ఇసుక మన వాహనం పథకాల గురించి తహసీల్దార్ భాషపాక శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రత ముఖ్యం


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్

- మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

సూర్యాపేట : వాతావరణంలో మార్పులు, వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా పరిశుభ్రతను అలవర్చుకోవాలని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి సూచించారు. శుక్రవారం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 36వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో నీటి నిల్వలతో దోమల ఉత్పత్తి అధికమవుతుందని, వాటి వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాత ట్యాంకులు, డ్రమ్ముల లో ఎక్కువకాలం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని అన్నారు. శిథిల భవనాల్లో నివసించే వారు తక్షణం వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఆరోగ్యకరమైన సూర్యాపేటను నిర్మించగలమని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, గౌసుద్దీన్, మనోజ్ కుమార్, శివప్రసాద్, శ్వేత, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానికులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్.. చరిత్రాత్మక నిర్ణయం


సూర్యాపేట : రాహుల్‌గాంధీ, సీఎం, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


భానుపురి : పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సూర్యాపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలపడం చరిత్రాత్మకం అని కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని మహాత్మా జ్యోతి బాపూలే విగ్రహం వద్ద ఏఐసీసీ సభ్యుడు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, సూర్యాపేట ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, ఓబీసీ సెల్ అధ్యక్షులు రావుల రాంబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నాగుల వాసు, కుందమల్ల శేఖర్, అబ్దుల్ రహీం, ఆయుబ్ ఖాన్, గడ్డం వెంకన్న, మాజీ కౌన్సిలర్లు అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, బైరు దుర్గయ్య, గండూరి రమేష్, శబరినాథ్, రుద్రంగి రవి, సాజిద్, అన్నమయ్య, రాము, ఆలేటి మాణిక్యం, బొడ్డు సాయి, బొజ్జ సంజయ్, బైరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

42 శాతం రిజర్వేషన్లను స్వాగతిస్తున్నాం

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ ప్రకటనలో తెలిపారు.

భానుపురి : స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ఉండ్రుగొండ గిరిదుర్గం చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, నిమ్మల శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి కరుణాకర్, నేరెళ్ల మధు, ఫారూఖ్, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, యాట వెంకన్న, శ్రీధర్, ధర్మ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ నాయకుడు బద్దం ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో బొక్క హరీష్, కృష్ణారెడ్డి, నిఖిల్, రాకేష్ యాదవ్, గణేష్, సతీష్ ముదిరాజ్, కొత్త శ్రీనివాస్, లింగరాజు గౌడ్ పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా పోస్టర్ ఆవిష్కరణ


మున్సిపల్ కార్యాలయం ఎదుట పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

సూర్యాపేట : రాష్ట్రంలోని వివిధ శాఖ లు, సొసైటీలు, ప్రభుత్వ అనుబంధ సంస్థలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ హక్కుల కోసం ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ జేఏసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.శివశంకర్ కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చీకూరి అశోక్ ఆదేశాల మేరకు ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, ప్రభుత్వ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రింగ్ యూనియన్ కార్యాలయం ప్రారంభం


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వేణారెడ్డి

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలోని గాయత్రి టవర్స్‌లో సూర్యాపేట సెంట్రింగ్ యూనియన్ కార్యాలయాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం సెంట్రింగ్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సూర్యాపేట సెంట్రింగ్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా నిమ్మల వెంకన్న, అధ్యక్షుడిగా ఎస్‌కే మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షుడిగా నక్కల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నర్సింగోజు రాంబాబు, కోశాధికారిగా ఎస్‌కే సిద్ధావలి, జాయింట్ సెక్రటరీగా బండారు సైదులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సెంట్రింగ్ యూనియన్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం చేస్తున్న గీతాంజలి యూత్ సభ్యులు

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన బొబ్బిలి అవిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా స్థానిక గీతాంజలి యూత్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.6000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి యూత్ అసోసియేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు బొబ్బిలి కనకయ్య, మహేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వజ్రాయుధం లాంటిది


తుంగతుర్తి : బూత్‌లెవెల్ అధికారులతో అదనపు కలెక్టర్ రాంబాబు

- అదనపు కలెక్టర్ రాంబాబు

తుంగతుర్తి : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించడం వల్ల ఓటర్లు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయాలని అన్నారు. మృతి చెందిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించాలని సూచించారు. ఓటరు నమోదులో బీఎల్‌ఓలు నిర్లక్ష్యం వహించొద్దని, జాబితాను పకడ్బందీగా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం, శిక్షకుడు భాస్కర్ పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలి

నాగారం : 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బీఎల్‌ఓలు ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని, ఓటరు నమోదు కార్యక్రమంలో బీఎల్‌ఓలదే ప్రధాన పాత్ర అన్నారు. 18సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి ఓటు హక్కును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికిషోర్‌శర్మ, డీటీ షాహిన్‌బేగం, సీనియర్ అసిస్టెంట్ షఫీ, బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పెన్‌పహాడ్ : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీఎల్‌పీఓ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో సూర్యాపేట, పెన్‌పహాడ్ మండలాల పంచాయతీ కార్యదర్శులకు ఇంటి పన్నులు, ఉపాధి హామీ పనులు, మిషన్ భగీరథ, ఆడిట్, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని తెలిపారు. గ్రామాల్లోని వీధుల్లో వర్షపు నీరు నిలువకుండా గుంతలను పూడ్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎంపీఓ లింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎల్‌పీఓ నారాయణరెడ్డి